



ఆర్ఎన్ఐ/2009/ 28733

స్థాపితం : 2003

# ఆంధ్రనాడు

తెలుగు దినపత్రిక

సంపుటి : 22 సంచిక: 222 తిరుపతి తేది : ఆదివారం 13 జులై 2025 పేజీలు : 08 ధర : రూ.6 PUBLISHED FROM TIRUPATI, CHITTOOR, ANNAMAIAH, ANANTHAPUR DISTRICTS




## జమ్మూ కాశ్మీర్‌లో లోయలో పడిన కారు

### - ఐదుగురు మృతి

శ్రీనగర్ - ఆంధ్రనాడు, జూలై 12

జమ్మూ కాశ్మీర్‌లోని రాంబన్ జిల్లాలోని ఒక కారు అదుపుతప్పి 600మీటర్ల లోతు గల లోయలో పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా, ఒకరు గాయపడ్డారు. శుక్రవారం సాయంత్రం ఉఖ్రాల్ పోగల్ పారిస్తాన్ ప్రాంతంలోని సేనబాటి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికుల్లో ఒకరైన తౌకీర్ అహ్మద్ (20) అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన మిగిలిన ఐదుగురిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికులు - మిగతా 2లో..


### 15, 16వ తేదీల్లో

# సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

- ఢిల్లీలో సీఎం చంద్రబాబు రెండ్రోజుల పర్యటన
- కేంద్రమంత్రులతో భేటీలు - రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ - ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక

అమరావతి- ఆంధ్రనాడు, జూలై 12

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న



ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహా - మిగతా 2లో..



### ఇంధన స్విచ్‌లు

# ఆగిపోయాయి

- సరఫరా నిలిచిపోయింది
- అహ్మదాబాద్ విమానం దుర్ఘటనపై ఎఎఐబి ప్రాథమిక నివేదిక

న్యూఢిల్లీ - ఆంధ్రనాడు, జూలై 12

ఇంధన స్విచ్‌లు ఆగిపోవడంతోనే అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిందని ఈ ప్రమాదంపై నిర్వహించిన ప్రాథమిక నివేదిక స్పష్టం చేసింది. ఈ దుర్ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో(ఎఎఐబి) ప్రాథమిక నివేదికను - మిగతా 2లో..



## విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు

- హైదరాబాదులోని నల్సార్ లా యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవం
- ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్
- విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ మాత్రమేనని వెల్లడి
- భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని ఉద్ఘాటన

2లో


### ఏపీలో 5 నగరాలకు

# ‘స్వచ్ఛ సర్వేక్షణ్’ అవార్డులు..

- విశాఖ, గుంటూరు, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి నగరాలకు అవార్డులు
- విశాఖకు ‘మినిస్టీరియల్’ అవార్డు
- పరిశుభ్రత అంశంలో అవార్డులు

అమరావతి - ఆంధ్రనాడు, జూలై 12

ఏపీలోని 5 నగరాలు ‘స్వచ్ఛ సర్వేక్షణ్’ అవార్డులకు ఎంపికయ్యాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ ఏడాది ‘స్వచ్ఛ సర్వేక్షణ్’ అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రి నగరాలు పరిశుభ్రత విషయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఈ అవార్డులకు ఎంపికయ్యాయి. ఇందులో విశాఖ నగరానికి' స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్' అవార్డు దక్కగా... విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు ‘స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్’ కేటగిరీలో ఎంపికయ్యాయి. రాజమండ్రి నగరం రాష్ట్రస్థాయి మినిస్టీరియల్ అవార్డుకు ఎంపికైంది. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించే ఈ సర్వేలో పట్టణాల్లోని పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పౌరుల సహకారం, స్థిరమైన పరిష్కారాలు వంటి




అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. విశాఖపట్నం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నగరాల పౌరులను, స్థానిక సంస్థలను అభినందించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రాష్ట్రంలో పరిశుభ్రతపై అవగాహనను మరింత పెంచేందుకు దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. - మిగతా 2లో..



## 14న భూమికి తిరిగి రానున్న శుక్లా సహా వ్యోమగాములు

- భూమికి తిరిగి వచ్చాక వారం రోజులు క్వారంటైన్‌కు శుభాంశు శుక్లా
- కాలిఫోర్నియాలో ల్యాండ్ కాగానే క్వారంటైన్‌కు తరలింపు
- వారం రోజుల పాటు వారి ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించనున్న ఇస్రో వైద్యులు

న్యూఢిల్లీ - ఆంధ్రనాడు, జూలై 12

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా భూమికి తిరిగి వచ్చిన అనంతరం వారం రోజుల పాటు క్వారంటైన్‌లో ఉండను న్నారు. యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన - మిగతా 2లో..

## రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశ పాలన సాగుతోంది

- 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.. వాళ్ల అరెస్ట్ చూపించలేదు... కోర్టులో ప్రవేశపెట్టలేదు: జగన్
- చట్ట ప్రకారం నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోంది
- సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారని మండిపాటు

అమరావతి - ఆంధ్రనాడు, జూలై 12

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను పోలీసు వ్యవస్థను అడ్డు



పెట్టుకుని నులిమేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామికమైన ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు నిరంకుశ పాలనలో ప్రజల హక్కులు అణచివేయ బడుతున్నాయని - మిగతా 2లో..

## “చీకట్లో” వ్యాఖ్యల ఫలితం... పేర్ని నానిపై కేసు నమోదు

- చిక్కుల్లో పడిన వైసీపీ నేత పేర్ని నాని
- టీడీపీ నేత కనపర్తి శ్రీనివాసరావు ఫిర్యాదుతో అవనిగడ్డలో కేసు నమోదు
- వైసీపీ సమావేశాల్లో తీవ్ర వ్యాఖ్యలు చేసిన పేర్ని నాని
- రెచ్చగొట్టేలా ఉన్నాయంటున్న టీడీపీ నేతలు

అమరావతి - ఆంధ్రనాడు, జూలై 12



మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని చిక్కుల్లో పడ్డారు. ఆయనపై అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గాల్లో జరిగిన వైసీపీ సమావేశాల్లో ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఈ కేసుకు కారణం. టీడీపీ నేత కనపర్తి శ్రీనివాసరావు ఈ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. పేర్ని నాని వ్యాఖ్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని - మిగతా 2లో..

### అనుమతులు లేకుండా

## యూనివర్సిటీ ప్రారంభించడం తప్పు

- వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల సమస్యలపై షర్మిల ఆందోళన
- సీఓఏ అధికారులను కలిశానని షర్మిల వెల్లడి
- సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీ వెళతామని స్పష్టీకరణ

విజయవాడ - ఆంధ్రనాడు, జూలై 12

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూని వర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన



షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు. “కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులను విజయవాడలో కలవడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో సీఓఏ అనుమతులు లేకుండా - మిగతా 2లో..

## ఇంధన స్విచ్‌లు ఆగిపోయాయి

(మొదటి పేజీ తరువాయి)

శనివారం విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో పలు కీలక విషయాలు వెల్లడించింది. 'విమానం టేకాఫ్ అయిన సెకను వ్యవధిలోనే రెండు ఇంధన కటాఫ్ స్విచ్‌లు ఆఫ్ అయ్యాయి. దీంతో రెండు ఇంజిన్లు గాలిలోనే ఆగిపోయాయి. రెండు స్విచ్‌లు ఒకేసారి ఆఫ్ అవడంతో ఇంధన సరఫరా నిలిచిపోయింది. ఫ్యూయల్ కట్‌ఆఫ్ స్విచ్‌లు.. రన్ నుంచి కటాఫ్ మోడ్‌లోకి వెళ్లిపోయాయి. అది కేవలం సెకన్‌లోనే జరిగింది. దీంతో ఇంజిన్లు గాలిలోనే నియంత్రణ కోల్పోయాయి' అని ఎఎఐబి నివేదిక పేర్కొంది. ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను పూర్తిగా పరిశీలించామని, అలాగే, విమానానికి సంబంధించి రెండు ఇంజిన్లను వెలికితీసి, భద్రపరిచినట్లు పేర్కొంది.

ప్రమాదానికి ముందు విమానంలో ఫ్యూయెల్, బరువు సైతం పరిమితుల్లోనే ఉన్నాయని తెలిపింది. అలాగే, విమానంలో ప్రమాదకరమైన వస్తువులు ఏవీ లేవని వెల్లడించింది. రెండు ఇంజిన్లు ఒకేసారి ఆగిపోవడంతో విమాన ప్రయాణ వేగం, ఎత్తులో శీఘ్ర మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపింది. అలాగే, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని, విమానంపై దాడి జరిగినట్లు చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది.

కాక్‌పిట్ ఆడియో సంభాషణల ప్రకారం ఇంధన స్విచ్‌ను ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్ మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఎటిసి) స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది. ఈలోపే విమానం కూలిపోయిందని పేర్కొంది. విమానం కేవలం 32 సెకన్లు మాత్రమే గాలిలో ఎగిరింది. రన్‌వేకు 0.9 ఎన్ఎం దూరంలో విమానం కూలి ఓ హాస్టల్‌పై పడింది. ఈ ప్రమాదానికి పక్షి ఢకొట్టడం కానీ.. వాతావరణ సంబంధిత సమస్యలు కారణం కాదని నివేదిక తెలిపింది.

## 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు. జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

## రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశ పాలన సాగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

దుయ్యబట్టారు. చట్టానికి లోబడి నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని జగన్ మండిపడ్డారు. "గుంటూరు మిర్చియార్డులో రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు ఒక కేసు పెట్టారు. రామగిరిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లినప్పుడు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు పెట్టారు. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళితే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్ట్ చేశారు. పల్నాడులో పోలీసు వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళితే ఐదు కేసులు నమోదు చేశారు. 131 మందికి నోటీసులు జారీ చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళితే ఐదు కేసులు పెట్టి 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారని జగన్ మండిపడ్డారు. వారిని అరెస్ట్ చేసినట్టు చూపించలేదని, కోర్టులో హాజరుపరచలేదని అన్నారు. తన ప్రతి పర్యటనలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి రైతులను రానీయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవడం సరికాదని అన్నారు.

## అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం తప్పు

(మొదటి పేజీ తరువాయి)

అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదు. వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. సీఓఏ అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా. ఆనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది. రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించాం. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

## జమ్మూ కాశ్మీర్‌లో లోయలో పడిన కారు

(మొదటి పేజీ తరువాయి)

ముహమ్మద్ రఫీక్ (40), అబ్దుల్ లతీఫ్ (40), అజాజ్ అహ్మద్ (20) ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించారు. ప్రయాణీకుడు షకీల్ అహ్మద్ (24) ఈ ఉదయం శ్రీనగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. గాయపడిన యావర్ అహ్మద్ (25) పరిస్థితి విషమంగా ఉంది. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఈ ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి, మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయం అందిస్తామని కూడా వారు ప్రకటించారు. మృతుల బంధువులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు, గాయపడిన వారికి ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున సహాయం అందించనున్నట్లు రాంబన్ డిప్యూటీ కమిషనర్ మహ్మద్ అలియాజ్ ఖాన్ తెలిపారు.

# విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు

- హైదరాబాదులోని నల్సార్ లా యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవం
- ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్
- విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ మాత్రమేనని వెల్లడి
- భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని ఉద్ఘాటన



**హైదరాబాద్ – ఆంధ్రనాడు, జూలై 12**

హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ సుజయ్ పాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో న్యాయరంగంలోకి ప్రవేశిస్తున్న యువ న్యాయవాదులకు మరియు విద్యార్థులకు కీలక సలహాలు ఇచ్చారు. విదేశీ డిగ్రీల కోసం అప్పులు చేయవద్దని న్యాయ విద్యార్థులను మరియు వారి కుటుంబాలను ఆయన హెచ్చరించారు, భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని నొక్కి చెప్పారు. విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ అని, ఒకరి ప్రతిభ వారి పని ద్వారా నిరూపించు కోవాలని ఆయన అన్నారు. విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలపై అప్పుల భారం మోపవద్దని ఆయన సూచించారు. న్యాయ వృత్తిలో అంకితభావం మరియు ప్రజాసేవ యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు.

ఇక, నేడు న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో హైలైట్ చేశారు, భారతదేశం వివిధ న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, న్యాయవాదులు మరియు న్యాయ సేవలో ఉన్నవారు అందరి మాటలను జాగ్రత్తగా వినడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ఉపయోగించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, దీనిని సరిగ్గా ఉపయోగించుకుంటే తీర్పులను వేగంగా అందించడంలో సహాయపడుతుందని సీజేఐ తెలిపారు.

# దేవనహళ్లి భూసేకరణ వ్యతిరేక పోరాటంలో చీలిక

- 449 ఎకరాల భూమి ఇవ్వడానికి రైతులు ముందుకు
- న్యాయ నిపుణులతో సీఎం చర్చ
- రైతు నాయకులతో సీఎం సిద్ధరామయ్య



**బెంగళూరు– ఆంధ్రనాడు, జూలై 12**

దేవనహళ్లి తాలూకాలోని చన్నరాయపట్నం హొబ్లి రైతు హోరట సమితి శనివారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసి 449 ఎకరాల భూమిని అందించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ ఒక వినతిపత్రం సమర్పించింది.

దేవనహళ్లి తాలూకాలోని చన్నరాయపట్నం హొబ్లిలోని 13 గ్రామాల్లో 1,777 ఎకరాల భూమిని సేకరించ డాన్ని వ్యతిరేకిస్తూ జరుగుతున్న పోరాటంలో చీలిక ఏర్పడింది. దేవనహళ్లి తాలూకా, చన్నరాయ పట్నం హొబ్లికి చెందిన చన్నరాయపట్నం హొబ్లి రైతు హోరట సమితి శనివారం ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యను కలిసి, కేఐఏడీబీ భూమిని సేకరించడాన్ని వ్యతిరేకిస్తూ రైతులు గత 1,200 రోజులుగా నిరసన తెలుపుతున్నారని, కానీ ఇప్పుడు 449 ఎకరాల భూమిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొంటూ ఒక వినతిపత్రం సమర్పించారు. సేకరించిన ప్రతి ఎకరాకు రూ.3.50 కోట్లు నిర్ణయించాలి. భూమి కోల్పోయిన రైతుల పిల్లలకు వారి చదువుల ప్రకారం ఉపాధి కల్పించాలి.

ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రీన్ జోన్ గా మార్చకూడదు. గ్రామం చుట్టూ ఉన్న మిగిలిన భూములను పసుపు జోన్ గా మార్చాలనే షరతు విధించారు. తరువాత, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భూసేకరణ ప్రక్రియపై న్యాయ నిపుణులతో ప్రాథమిక సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబం ధించి అనుకూల, వ్యతిరేక రెండు వర్గాలు ఉన్నాయి, దీనిపై ఏకాభిప్రాయ వైఖరిని తీసుకోవడం గురించి సమావేశంలో చర్చించారు. భూసేకరణ ప్రక్రియలో తుది నోటిఫికేషన్ సందర్భంలో డీనోటిఫికేషనపై న్యాయ నిపుణులతో చర్చలు జరిగాయని, ఇందులో రైతులకు తిరిగి మంజూరు చేయడానికి భూమి ఇవ్వాల్సి ఉంటుందని వర్గాలు వెల్లడించాయి.

## "చీకట్లో" వ్యాఖ్యల ఫలితం... పేర్ని నానిపై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి

ఆరోపించారు. పేర్ని నాని తన ప్రసంగంలో, "రప్పా రప్పా అని కేకలు వేయడం కాదు... చీకట్లో కన్ను కొడితే పని అయిపోవాలి. ఏదైనా చేయాలంటే నిశ్శబ్దంగా చేయండి, అరవకండి" అని అన్నారు. ఈ వ్యాఖ్యలను రహస్యంగా రాజకీయ హింసకు ప్రోత్సాహించేలా ఉన్నాయని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈ ప్రసంగం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అవనిగడ్డ నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ ఉద్రిక్తతలను పెంచి, హింసను రెచ్చగొట్టే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. కనపర్తి శ్రీనివాసరావు తన ఫిర్యాదులో పేర్ని నానిని 'రైస్ స్కామ్‌స్టర్'గా పేర్కొన్నారు, ఆయన వ్యాఖ్యలు సమాజంలో అరాచకాన్ని సృష్టించవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కేసులో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

## దళితులకు స్మశాన సమస్య పరిష్కారం



**రామకుప్పం –ఆంధ్రనాడు, జూలై 12 :** రామకుప్పం మండలం 89 పెద్దూరు గ్రామంలో దళితులకు స్మశాన భూమి విషయంలో స్థానిక తాసిల్దార్ కౌలేష్ ఆధ్వర్యంలో భూమి సర్వే చేసి వారికి అప్పగించడం జరిగినది 89 పెద్దూరు గ్రామంలో ఒక వ్యక్తి దళితులకు సంబంధించిన భూమిని ఆక్రమించాడు ఇటీవల ఒక వ్యక్తి మృతి చెందడంతో స్మశాన విషయంగా ఇబ్బంది తలెత్తింది దాంతో దళిత నాయకులు విషయాన్ని రామకుప్పం తాసిల్దార్ కౌలేష్,కివివరించారు దానితో శనివారం తాసిల్దార్ రెవిన్యూ సర్వేయర్ వీఆర్వో సర్వే చేసి భూమీహద్దులు నాటి దళితుల స్మశాన వాటికకి,కేటాయించారు ఆ స్థలం స్మశానానికి చాలడం లేదని వారు పేర్కొనడంతో దానికి పరిష్కార మార్గం త్వరలో చూస్తామని తాసిల్దార్ వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కౌలేష్ సర్వేయర్ వేణుగోపాల్, వీఆర్వో సనావుల, ఎమ్మార్పీఎస్, టిడిపి నాయకులు రాఘవేంద్ర, వెంకటేష్, పలని, లోకేష్, మనీ, తులసి రామ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

- కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి. హరిబాబు నాయుడు



**ఐరాల – ఆంధ్రనాడు, జులై 12 :**

ఐరాల మండలం, కామినేనిపల్లె పంచాయతీ, చిన్నవెంకటంపల్లెకు గ్రామానికి చెందిన భానుప్రకాష్ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ అందజేశారు. శనివారం చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే మురళీమోహన్ కార్యాలయంలో చిన్నవెంకటంపల్లె గ్రామానికి చెందిన లబ్ధిదారుడు భానుప్రకాష్ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 3,12,790 చెక్కును ఎమ్మెల్యే మురళీమోహన్ అందజేశారు. సీఎం సహాయ నిధి చెక్కు అందుకున్న భానుప్రకాష్ రెడ్డి సీఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షులు గిరిధర్ బాబు, కాణిపాకం మాజీ ఆలయ ఛైర్మన్ మణినాయుడు, నాగేశ్వరరావు, గిరింధర్ నాథ్, తులసీ రామ్ లు పాల్గోన్నారు.



## ఆర్టీసీ బస్టాండులో శరవేగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు

### - రెండవ డిపో మేనేజర్ అమరనాథ్



**మదనపల్లి –ఆంధ్రనాడు, జులై 12:** మదనపల్లి ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టేషన్ నందు సిమెంట్ కాంక్రీట్ రోడ్డు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని రెండవ డిపో మేనేజర్ అమరనాథ్ తెలిపారు.ఫ్లాట్ ఫాంలు మరియు వాటి వెనుకన ఉన్న పార్కింగ్ మూవింగ్ ఏరియా నందు సిమెంట్ కాంక్రీట్ ఫ్లోరింగును వేయటం జరుగుతోందని తెలిపారు.కావున బస్సుల రాకపోకలను నియంత్రిస్తూ దశల వారీగా బస్ స్టేషన్ ప్రాంగణం మొత్తం సిమెంట్ ఫ్లోరింగ్ వేస్తున్నట్లు చెప్పారు.కాంక్రీంట్ పనులు జరుగుతున్న దృష్ట్యా కొన్ని సెక్టార్లలో తిరిగే బస్సులు తూర్పు దారి నుండి వచ్చి వెళ్లే విధంగాను,మరికొన్ని ప్రాంతాలకు వెళ్లే బస్సులు పశ్చిమ గేట్ నుండి వచ్చి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు.బస్ స్టేషనులో తూర్పువైపున తిరుపతి, పీలేరు, నిమ్మనపల్లి, రామసముద్రం, వాల్మీకిపురం, కలకడ ప్రాంతాలకు వెళ్లు బస్సులు ఆగుతాయని, పడమర వైపున బెంగుళూరు,కడప, కదిరి, అనంతపురం, తంబళ్లపల్లి, బి.కొత్తకోట, గుర్రంకొండ,రామచోటి, గాలివీడు ప్రాంతాలకి వెళ్లుబస్సులు ఆగుతా యన్నారు. మదనపల్లి బస్ స్టేషనులో చేపట్టిన మరమ్మత్తు పనుల కారణంగా చేస్తున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లను ప్రయాణికులు గమనించి అర్టీసీ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మరమ్మత్తు పనులు ఒక నెలలో పూర్తి అవుతాయని అప్పటి వరకు ప్రమాణికులు సహకరించాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**ఐరాల – ఆంధ్రనాడు, జులై 12 :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక. ఐరాల మండలం ఎం. పై పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు1991 మరియు 1992 సంవత్సరం స్కూల్లో చదువుకున్న విద్యార్థులు శనివారం కలుసుకొని వారు చదివిన స్కూల్ రూములను పాత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని, అప్పటి ఆటల పోటీలను గెలుపొందిన వాటిని గుర్తుచేసుకొని ఆనందం వ్యక్తం చేశారు, స్కూల్లో ఉన్న సరస్వతి తల్లి వద్ద అందరూ ప్రేమతో నిలబడి గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు జ్ఞాపకాలను మెమరీ వేసుకోవడానికి అని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

### - డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి .రాజేష్ కుమార్



**ఐరాల– ఆంధ్రనాడు జులై 12 :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి .రాజేష్ కుమార్. ఐరాల శనివారం స్వచ్ఛ ప్రఖ్యాడా కార్యక్రమం లో భాగంగా ఐరాల గ్రామ సచివాలయం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఐరాల డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఐరాల సెక్షన్‌లోని గ్రామ సచివా లయంలో నూరు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐరాల పంచాయతీ సెక్రెటరీ గిరి బాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎక్స్ ఎం పి టి సి దయానందమందడి, గ్రామపంచాయతీ ప్రధాన కార్యదర్శి డి. రాము రెడ్డి, గ్రామపంచాయతీ ఇన్చార్జి పి. కిషోర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎన్. గణేష్ బాబు, కే .,లావణ్య, పి. పద్మావతి, పాల్గొనికార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## గణనాధుని సేవలో గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి



**కాణిపాకం– ఆంధ్రనాడు, జులై 12 :** గణనాధుని సేవలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్లు వాసు, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

### చిత్తూరు ఎస్పీని

# మాజీ మంత్రి నిందించడం పద్ధతి కాదు



**రామకుప్పం –ఆంధ్రనాడు,జులై 12:** రాజకీయాలు శాంతి భద్రతలపై అవగాహన ఉన్న మాజీమంత్రి అంబటి రాంబాబు చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ పై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని పత్రికా ముఖంగా ప్రకటించడం ఆయన బాధ్యత రాహిత్యానికి నిదర్శనమని చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీష్ నాయుడు ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు ఒకప్రకటనలో ఖండించారు శాంతి భద్ర తలపై ఏ రాజకీయ నాయకులు వచ్చిన పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా బందోబస్తు రూట్ మ్యాపు నిర్వహించడం అది వారి విధి వారి విధానాల్లో ఒక మాజీమంత్రిగా ఉండి ఈ విధంగా ఎస్పి అధికారిపై మాట్లాడితే ఐపీఎస్ వర్గాల్లోనే ఈ విషయంపై గందరగోళం ఏర్పడుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనలో గతంలో కొన్ని అవాంఛనీయసంఘటనలు జరగడంతో చిత్తూరు ఎస్పీ ఎటువంటి సంఘటనలు జరగకుండా బంగారుపాలెం లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటించినప్పుడు తగిన విధంగా బందోబస్తు నిర్వహించి శాంతి భద్రతలు కాపాడారన్నారు.

అటువంటి వారిని అభినందించాల్సిన పోయి వారిపై రౌడీషీట్ పెడతానడం పద్ధతి కాదన్నారు కుప్పంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పర్యటిం చినప్పుడు కూడా పోలీసులు అధికారులు కొన్ని ఆంక్షలు పెట్టి బందోబస్తు నిర్వహించారు అది కూడా గమనించాలని వారు పేర్కొన్నారు మాజీ మంత్రి అంబటి రాంబాబు పోలీసులపై మాట్లాడిన దానికి క్షమాపణలు చెప్పాలని వారి డిమాండ్ చేశారు.

# అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

### - బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ డిమాండ్



**మదనపల్లి –ఆంధ్రనాడు, జులై 12:** మదనపల్లి అధికారులు ఎటువంటి అవినీతి,ప్రలోభాలకు లొంగకుండా రోడ్లు భవనాల శాఖ వారు అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక బహుజన యువసేన కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో బహుజన్ యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ జూలై 2వ తేదీ రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరవింద దేవికి బహుజన యువసేన ఆధ్వర్యంలో మదనపల్లెలో రోడ్లు భవనాల శాఖ స్థలాల్లో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.వాటిపై ఈఈ సానుకూలంగా స్పందించి మున్సిపల్ కమిషనర్,సబ్ కలెక్టర్,సంబంధిత అధికారులకు ఆర్అండ్‌బి అక్రమ కట్టడాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారన్నారు. దీంతో శనివారం ఉదయం స్థానిక తహసిల్దార్ తిరుపతి, మదనపల్లి రహదారి ఇరువైపులా రోడ్లు, భవనాల శాఖ స్థలాల్లో ఉన్న అక్రమ కట్టడాలను నిర్మించిన వారే తొలగి ంచాలని, ఒక వారము గడువులోపు వారే తొలగిస్తారని ఎమ్మార్వో చెప్పడం హర్షణీయమన్నారు. అయితే ఆ మాటలు కేవలం ఈరోజుటికే సరిపెట్టుకోకుండా చెప్పిన గడువులోపు తొలగించకపోతే ఎలాంటి అవినీతికి ప్రలోభాలకు లోనవ్వకుండా రోడ్లు భవనాల శాఖ, మునిసిపాలిటీ, పోలీస్ సిబ్బందితో కలిసి అక్రమ కట్టడాలను తొలగించాలని పునీత్ కోరారు.ఏదో ఫిర్యాదు వచ్చింది కదా అని వచ్చాం చెప్పాం వెళ్లిపోయామనే పద్ధతిలో వ్యవహరి ంచకుండా, బాధ్యతగా వ్యవహరించి వారము రోజులు గడువులో ఆక్రమణదారులు చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగి ంచకపోతే, వాటిని తొలగించి రోడ్లు భవనాల శాఖ ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చర్యలు తీసుకోలేని పక్షంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని పునీత్ హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో బహుజన్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవల విభాగంలో షమీం అస్లాంకు డాక్టరేట్

### - భారత్ విర్చువల్ యూనివర్సిటీ పర్ ఫీస్ అండ్ ఎడ్యుకేషన్ ప్రదానం
### - శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు, ప్రముఖులు



మదనపల్లి –ఆంధ్రనాడు, జులై 12: సామాజిక సేవల విభాగంలో అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన మాజీ ఏపీఎండిసి చైర్ పర్సన్,వైసీపీ మహిళా నాయకురాలు షమీం అస్లాంకు భారత్ విర్చువల్ యూనివర్సిటీ పర్ ఫీస్ అండ్ ఎడ్యుకేషన్ డాక్టరేట్ ప్రకటించింది.శనివారం కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో ఏజే హొటల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె యూనివర్సిటీ ప్రముఖుల చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు.దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో నిస్వా ర్థమైన సేవలు అందించిన వారిని గుర్తించి భారత్ విర్చువల్ యూనివర్సిటీ డాక్టరేట్లను ప్రదానం చేయడం ఆనవా యితీ. ఈ నేపథ్యంలో షమీం అస్లాం అందిస్తున్న సామాజిక సేవలకుగాను డాక్టరేట్ అందజేయడం జరిగింది.ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ షమీం అస్లాం అటు రాజకీ యాల్లోనే కాకుండా ఇటు సేవా కార్యక్రమాలలో విశేషమైన సేవలు అంది స్తున్నారన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తూ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు.ఆమె సేవలకు ప్రతిఫలంగా భారత్ విర్చువల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసి గౌరవించడం శుభసూచకమన్నారు. భవి ష్యత్తులోను ఇలాగే సామాజిక సేవకు కృషి చేస్తూ మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ షమీం అస్లాం మాట్లాడుతూ మనం చేసే పనిలో నిజాయితీ, ప్రయత్నమ్ ఉంటే అవార్డులు వాటి అంతటవే వరిస్తాయన్నారు. భారత్ వర్చువల్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ అవార్డుకు ఎంపిక కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# తలసేమియా బాధితుడిని దాతలు ఆదుకోవాలి

### - బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయం
### - యువ శక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కలిచెట్ల రెడ్డి గణేష్ పిలుపు




**మదనపల్లి–ఆంధ్రనాడు, జులై 12:** తల సేమియా వ్యాధి తో బాధ పడుతున్న చరణ్ తేజ కుటుంబానికి అండగా ఉంటామని యువ శక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కలిచెట్ల రెడ్డి గణేష్ ప్రకటించారు. శనివారం స్థానిక ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మదనపల్లి పట్టణం నీరు గుట్టు వారి పల్లి రాంరెడ్డి లే ఔట్ కి చెందిన హరి బాబు, గీతాంజలి ల కుమారుడు చరణ్ తేజ ( 12 ) తలసేమియా వ్యాధి తో బాధ పడుతున్నారని పేర్కొన్నారు. అతని చికిత్స కోసం 14 లక్షల రూపాయలు అవసరం ఉందని, బాధిత తల్లి తండ్రులు ఆర్థిక ఇబ్బందులను గుర్తించి, దయగలిగిన దాతలు ముందుకి వచ్చి బాధిత కిటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా తమ వంతుబాధిత కుటుంబానికి 20 వేల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతొందని స్పష్టం చేశారు. కావున దాతలు బ్యాంకు అఫ్ బరోడా ఖాతా నెంబర్. 75690100000036, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ : బి ఏ ఆర్ బి ఓ వి జె ఎం డి ఏ, సెల్ నెంబర్ కు జమ చేయ వచ్చునని ఇతర వివరాలకు 7702080531 నెంబర్ ను సంప్రదించాలని కోరారు. కావున బాల్యం లో తలసేమియా తో బాధ పడుతున్న చరణ్ తేజా ప్రాణం కాపాడటానికి దాతలు ముందుకు మాన వత్వం చాటి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో యువశక్తి ఫౌండేషన్ సభ్యులు శశి, గణేష్, చరణ్, కర్ణా, హేమంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.







# 'డ్యూక్స్'..బంతితో ఆట కాదు.. బంతే ఆటగాళ్లతో ఆడుకుంటోంది...



మూడో టెస్టులో శుక్రవారం భారత్ బౌలింగ్‌లో 63 బంతులకే బంతిని మార్చాల్సి వచ్చింది. ఆ తర్వాత 40 బంతులు పడ్డాయో లేదో మరోసారి ఫిర్యాదు. లీడ్స్ మైదానంలో ఇంగ్లండ్‌తో తొలి టెస్టు.. హైదరాబాదీ పేసర్ మొహమ్మద్ సిరాజ్ బంతి షేప్ దెబ్బతినడంపై అంపైర్‌ను సంప్రదించాడు. టీమ్‌ఇండియా వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ కూడా అదే సమయంలో అంపైర్ దగ్గరకు వెళ్లాడు. అంపైర్ గేజ్ మీటర్‌తో చూసి బంతి బాగానే ఉందని చెప్పాడు.. దీంతో పంత్‌కు కోపమొచ్చింది.. బంతిని అసహనంతో విసిరేశాడు. దీనిపై మందలింపునకు కూడా గురయ్యాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో రెండో టెస్టు.. బంతి ఎంత త్వరగా మార్చితే అంత త్వరగా బౌలర్లకు వికెట్లు..! ఇప్పుడు ప్రఖ్యాత లార్డ్స్‌లో మూడో టెస్టు.. ఈ మ్యాచ్‌లోనూ బంతి త్వరగా దెబ్బతింటూ ఉండడంతో బౌలర్లు తరచూ అంపైర్ల వద్దకు వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారు. దీంతో అంపైర్లు గేజ్ మీటర్ తో బంతి పరిస్థితి ఎలా ఉందో చూడాల్సి వస్తోంది. వారికి అంపైరింగ్ కంటే ఈ పనే ఎక్కువైంది. క్రికెట్ ప్రపంచకప్ కు క్వాలిఫై.. ఇటలీ విచిత్రం కూకాబుర్రా.. ఆస్ట్రేలియాలో టెస్టులకు వాడే బంతి..! అదే ఇంగ్లండ్‌లో అయితే 'డ్యూక్స్' బంతిని వాడుతుంటారు. అయితే, ఈ బంతి త్వరగా షేప్ ఔట్ అవుతోంది.

అసలే పేస్ పిచ్‌లు. బంతి సాఫ్ట్ అయిపోతే బ్యాట్స్‌మెన్ ఆడేసు కుంటారు. అందుకనే బౌలర్లు బంతిని అంపైర్ల వద్దకు తీసుకెళ్లి చెకింగ్ చేయమని అడుగు తున్నారు. ఇదో పెద్ద పంచాయితీ అయి పోయింది. మూడో టెస్టులో శుక్రవారం భారత్ బౌలింగ్‌లో 63 బంతులకే బంతిని మార్చాల్సి వచ్చింది. ఆ తర్వాత 40 బంతులు పడ్డాయో లేదో మరోసారి ఫిర్యాదు. దీంతో మార్చాల్సి వచ్చింది. ఈ సమస్య తొలి రెండు టెస్టుల కంటే లార్డ్స్ టెస్టులో ఎక్కువగా ఉంది. టెస్టులకు ఈ డ్యూక్స్ బంతి సరైనదేనా? అనే ప్రశ్నలు వస్తున్నాయి. బంతి షేప్ త్వరగా మారుతోందని, బౌలర్లకు కష్టం అవుతోందని టీమ్ ఇండియా కెప్టెన్ గిల్, డ్యూక్స్ బంతిపై ఈ స్థాయిలో విమర్శలు సరికాదని ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ వ్యాఖ్యానించాడు. పరిష్కారం చూడాలని కోరాడు. మరి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఏం చేస్తుందో? డ్యూక్స్ బంతితో 80 ఓవర్లు కాదు.. 50-60 ఓవర్లు వేయించాలని, అదొక మధ్యే మార్గం అని మాజీలు సలహా ఇస్తుండగా, బంతిని తప్పుబట్టడం కాదు.. కొత్త నిబంధనలు తీసుకురావాలని డ్యూక్స్ ప్రతినిధి దిలీప్ పేర్కొన్నాడు.

# ఇండియాలో 2026 టి20 వరల్డ్‌కప్..

## - అర్హతకు ఒక్క విజయం దూరంలో కొత్త జట్టు వచ్చే ఏడాది భారత్‌లో జరగనున్న టి20 ప్రపంచ కప్‌లో ఓ కొత్త జట్టును చూస్తామా?.. అది కూడా ఎన్నడూ చూడని జట్టును చూస్తామా..?




ఇప్పటివరకు యూరప్‌లో క్రికెట్ కేవలం ఇంగ్లండ్, దాని పక్కన ఉండే ఐర్లాండ్, స్కాట్లాండ్‌లకే పరిమితం అయింది. నెదర్లాండ్స్ వంటి జట్లు ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్నాయి. యూరప్‌లోనే ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, ఇటలీ వంటి పెద్ద దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలు ఉన్నప్పటికీ ప్రపంచ కప్‌లో పోటీ పడే స్థాయికి ఎదగలేదు. అలాంటిది ఇటలీ ఏకంగా ఇండియాలో జరిగే టి20 ప్రపంచ కప్‌నకు అర్హత సాధిస్తే అది పెద్ద సంచలనమే. వచ్చే ఏడాది భారత్‌లో జరగనున్న టి20 ప్రపంచ కప్‌లో ఓ కొత్త జట్టును చూస్తామా?.. అది కూడా ఎన్నడూ చూడని జట్టును చూస్తామా..? పరిస్థితుల ప్రకారం కాస్త దీనికి అవకాశాలు ఉన్నట్లుగానే కనిపిస్తోంది. టీమ్ ఇండియా టి20 ప్రపంచ కప్ డిఫెండింగ్ చాంపియన్ అనే సంగతి తెలిసిందే. గత ఏడాది అమెరికా, కరీబియన్ దీవుల్లో జరిగిన టి20 ప్రపంచ కప్ ను టీమ్ ఇండియా గెలుచుకున్న సంగతి తెలిసిందే. అంటే.. మన దేశంలో వచ్చే ఏడాది జరిగే టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ గా ఆడనుంది. భారత్‌తో పాటు శ్రీలంక కూడా ఈ టి20 ప్రపంచ కప్‌నకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఇటలీ విచిత్రం 2026లో జరిగే ఈ ప్రపంచ కప్‌లో ఎన్నడూ చూడని ఓ కొత్త జట్టును చూస్తామనిపిస్తోంది. తాజాగా ప్రపంచ కప్ కోసం క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. యూరప్ రీజియన్ గ్రూప్ మ్యాచ్‌లో ఇటలీ.. కొద్దిగా పేరున్న స్కాట్లాండ్ జట్టును 12 పరుగుల తేడాతో ఓడించింది. తద్వారా ప్రపంచ కప్ క్వాలిఫయింగ్‌కు కాస్త దగ్గరైంది. ఈ గ్రూప్‌లో ఇటలీ మూడు మ్యాచ్‌లు ఆడి రెండు గెలిచింది. ఒకదాంట్లో ఫలితం రాలేదు. దీంతో గ్రూప్ టాపర్‌గా ఉంది. స్కాట్లాండ్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇటలీకి ఓపెనర్ ఎమిలియో గే 21 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించి శుభారంభం అందించాడు. హ్యారీ మానెంటి (38 బంతుల్లో 38), గ్రాంట్ స్టీవర్ట్ (27 బంతుల్లో 44) రాణించారు. 168 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో స్కాట్లాండ్ ఓపెనర్ జార్జ్ మున్సే (61 బంతుల్లో 72 పరుగులు) ఇన్నింగ్స్ గెలిపించేదిగా కనిపించింది. మానెంటి ఐదు వికెట్లు తీయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 155/5 వద్ద ఆగిపోయింది. ఇటలీ జట్టుకు ఆస్ట్రేలియా మాజీ టెస్ట్ ఓపెనర్ జో బర్న్స్ కెప్టెన్ కావడం విశేషం. శుక్రవారం జరిగే మ్యాచ్‌లో ఇటలీ.. నెదర్లాండ్స్‌తో తలపడుతుంది. ఇది గ్రూప్‌లో చివరి మ్యాచ్. నెదర్లాండ్స్ కూడా కాస్త పేరున్నదే. ఈ జట్టులోనే మన విజయవాడ యువకుడు తేజ నిడమానూరు ఉన్నాడు. ఇటలీ-నెదర్లాండ్స్ తలపడేది గ్రూప్ లో చివరి మ్యాచ్. ఇందులో గనుక ఇటలీ గెలిస్తే 2026 టి20 ప్రపంచ కప్‌నకు అర్హత సాధిస్తుంది.

# 'కూలీ'తో భయం లేదు.. ఎన్టీఆర్ ఫ్యాన్స్ ధీమా!

## -ఎన్టీఆర్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతున్న 'వార్ 2' సినిమా షూటింగ్ పూర్తి అయింది. ఎప్పుడో షూటింగ్ పూర్తి కావాల్సి ఉన్నా, హృతిక్ రోషన్ కాలికి గాయం కావడంతో వాయిదా పడుతూ వచ్చింది.



ఎన్టీఆర్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతున్న 'వార్ 2' సినిమా షూటింగ్ పూర్తి అయింది. ఎప్పుడో షూటింగ్ పూర్తి కావాల్సి ఉన్నా, హృతిక్ రోషన్ కాలికి గాయం కావడంతో వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు వార్ 2 షూటింగ్ పూర్తి అయిందని, గుమ్మడి కాయ కొట్టేశారు అని ఎన్టీఆర్ స్వయంగా ప్రకటించాడు. వార్ 2 సినిమా షూటింగ్ పూర్తి కావడంతో ప్రస్తుతం విడుదలకు సంబంధించిన హడావుడి మొదలైంది. నార్త్ ఇండియాలో మెల్ల మెల్లగా వార్ 2 సినిమా ప్రమోషన్స్‌ను దర్శకుడు అయాన్ ముఖర్జీ, యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ వారు మొదలు పెట్టేందుకు గాను సిద్ధం అవుతున్నారని తెలుస్తోంది. సినిమా విడుదలకు ఇంకా నాలుగు వారాల సమయం ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ స్పీడ్ పెంచాలని భావిస్తున్నారు. వార్ 2 సినిమాకు పోటీగా అదే రోజున సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన 'కూలీ' సినిమా విడుదల కాబోతుంది. ఈ రెండు సినిమాలు ఆగస్టు 14న దేశ వ్యాప్తంగా విడుదల కాబోతున్నాయి. కూలీ సినిమా సౌత్‌లో రూపొందినా సినిమాకు ఉన్న బజ్ నేపథ్యంలో నార్త్ ఇండియాలోనూ భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఇక వార్ 2 సినిమా హిందీలో రూపొందినా కూడా ఎన్టీఆర్ నటించడం వల్ల తెలుగు, తమిళ్ ఇతర సౌత్ భాషల్లో భారీ ఎత్తున విడుదల చేసేందుకు గాను ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొత్తానికి వార్ 2 తో పాటు కూలీ సినిమాలు నార్త్ ఇండియా, సౌత్ ఇండియాలో భారీ ఎత్తున విడుదల కావడం కన్ఫర్మ్ అని బాక్సాఫీస్ వర్గాల వారు చెబుతున్నారు. ఈ రెండు సినిమాల్లో ఏది పై చేయి సాధిస్తుందా అనే ఆసక్తి అందరిలోనూ ఉంది. వార్ 2 లో హృతిక్ రోషన్ నటించిన కారణంగా నార్త్ ఇండియాలో ముఖ్యంగా హిందీ సినిమాలు ఆడే రాష్ట్రాల్లో ఎలాంటి ఢోకా లేదు. ఇక ఎన్టీఆర్ ఉన్న కారణంగా తెలుగు రాష్ట్రాల్లో వార్ 2 ముందు ఏ సినిమా నిలబడే అవకాశం లేదని నందమూరి అభిమానులు చాలా ధీమాతో ఉన్నారు. వార్ 2 సినిమాతో పోల్చితే కూలీ సినిమా కచ్చితంగా తెలుగు రాష్ట్రాల్లో వెనకపడటం ఖాయం అనే అభిప్రాయంను ఫ్యాన్స్‌తో పాటు, బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో కూలీ సినిమాతో పోల్చితే వార్ 2 సినిమా చాలా వెనుక ఉండే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయం. వార్ 2 సినిమాను తెలుగులో పంపిణీ చేసే బాధ్యతలను సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో నాగ వంశీ తీసుకున్న విషయం తెల్సిందే. ఆయన వార్ 2 ను భారీ ఎత్తున విడుదల చేయాలని థియేట్రికల్ ఒప్పిందాలు చేసుకున్నాడు. వార్ 2 సినిమా కంటే ముందు ఆయన నిర్మించిన కింగ్డమ్ సినిమా విడుదల కాబోతుంది. ఆ సినిమాలో విజయ్ దేవరకొండ హీరోగా నటించడం తో తెలుగు రాష్ట్రాల్లో భారీ అంచనాలు ఉన్నాయి. సడన్‌గా రెండు వారాల గ్యాప్‌తో విడుదల తేదీని ప్రకటించడంతో ప్రమోషన్ కార్యక్రమాలకు ఎక్కువ సమయం లేకుండా పోయింది. అందుకే కింగ్డమ్ యూనిట్ సభ్యులంతా ప్రమోషన్‌తో బిజీ కాబోతున్నారు. ఈ సమయంలో వారు వార్ 2 సినిమా ప్రమోషన్‌ను పక్కన పెడుతున్నట్లు టాక్ అప్పటి వరకు వార్ 2 సినిమా ప్రమోషన్స్‌ను పక్కన పెట్టనున్నారు. ఎప్పుడైతే కింగ్డమ్ సినిమా విడుదల అవుతోందో వెంటనే వార్ 2 సినిమా ప్రమోషన్స్ షురూ చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కూలీ సినిమా ప్రమోషన్స్ ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. తమిళ్‌లో మాత్రమే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో సినిమాను ప్రమోట్ చేస్తున్నారు. అందుకే ఇతర రాష్ట్రాల్లో కూలీ ముందు వార్ 2 నిలవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కానీ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం వార్ 2 సినిమా ఆధిపత్యం క్లీయర్‌గా కనిపించబోతుందని ఎన్టీఆర్ ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు.




# విశ్వంభర వీఎఫ్ఎక్స్.. చిరు సలహా ఇచ్చారట!

## -అయితే ఇప్పటికే పలుమార్లు సినిమా విడుదల వాయిదా పడడంతో తొలుత దీనిపై ఓ సలహా ఇచ్చారంట

మెగాస్టార్ చిరంజీవి లీడ్‌లో నటిస్తున్న సోసియో ఫాంటసీ విశ్వంభర సినిమా డిలే అవుతూ వస్తోంది. అయితే చాలా కాలం తర్వాత మెగాస్టార్ ఫాంటసీ జానర్‌లో చేస్తుండడంతో ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ ఎన్నో రోజుల నుంచి ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. బింబిసార ఫేమ్ వశిష్ట మల్లిడి ఈ సినిమాకు దర్శకుడిగా వ్యవహరించారు. ఈ సినిమాలో భారీ స్థాయిలో గ్రాఫిక్స్, హై విజువల్స్ ఉండడంతో సినిమా ఆలస్యం అవుతోంది. ఇప్పటికే పలుమార్లు సినిమా వాయిదా పడింది. కొత్త రిలీజ్ డేట్ మేకర్స్ ఇంకా ప్రకటించలేదు. దీని విడుదలపై ఇంకా ఒక క్లారిటీ రాలేదు. అయితే ఇప్పుడు మెగా ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్. తాజాగా విశ్వంభం వీఎఫ్ ఎక్స్, గ్రాఫిక్స్ పనులు పూర్తైనట్లు తెలుస్తోంది. హీరో చిరంజీవి కూడా స్వయంగా సినిమా ఫైనల్ కట్ ను చూశారట. వీఎఫ్ ఎక్ క్వాలిటీ చూసి అద్భుతంగా ఉందని, ఔట్ పుట్ హాలీవుడ్ రేంజ్ లో ఉందని చిరు మూవీ టీమ్ ను అభినం దించినట్లు తెలిసింది. గ్రాఫిక్స్ విషయంలో ఆయన ఫుల్ సంతృప్తి చెందినట్లు సమాచారం. అలాగే సినిమా విడుదలకు కూడా చిరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. అయితే ఇప్పటికే పలుమార్లు సినిమా విడుదల వాయిదా పడడంతో తొలుత దీనిపై ఓ సలహా ఇచ్చారంట. గ్రాఫిక్స్, విజువల్స్ పనులు పూర్తయ్యే వరకు రిలీజ్ డేట్ ప్రకటించ వద్దని మేకర్స్ కు చెప్పారని తెలుస్తోంది. ఇప్పుడు విజువల్స్ పనులు పూర్తి కావడం వల్ల మెగాస్టార్ రిలీజ్ డేట్ కు ఓకే చెప్పారంట. దీంతో మేకర్స్ కూడా కొత్త రిలీజ్ తేదీ సెర్చింగ్ లో ఉన్నారట. కాగా విశ్వంభర గ్రాఫిక్స్ పనులు ఫేమస్ సంస్థ బాధ్యతలు చూస్తున్నట్లు తెలిసింది. అయితే సినిమా భారీ స్థాయిలో తెరకెక్కుతుండడంతో వీఎఫ్ ఎక్స్ కు ఎక్కువ సమయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే గతంలో మేకర్స్ రిలీజ్ చేసిన వీడియో గ్లింప్స్ మిస్ ఫైర్ అయిన సంగతి తెలిసిందే. అందుకే ఆలస్యం అయినా ప్రేక్షకులకు నాణ్యమైన ఔట్ పుట్ ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో మేకర్స్ ఉన్నారు. ఇక ఇటీవల సినిమా నుంచి ఓ పాట కూడా రిలీజ్ చేశారు. ఈ పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ త్రిష, మృణాల్ ఠాకూర్, అషికా రంగనాథ్ ఆయా పాత్రల్లో నటిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై వంశీ, విక్రమ్, ప్రమోద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు కెరీర్‌లో జగదేకవీరుడు అతిలోకసుందరి, అంజి తర్వాత ఫాంటసీ జానర్లో వస్తున్న సినిమా ఇది.

# మంత్రి కొల్లు రవీంద్రకు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ స్వాగతం



**తిరుపతి రూరల్ - ఆంధ్రనాడు, జూలై 12:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద ఘన స్వాగతం లభించింది. ఆలయానికి వచ్చిన మంత్రిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి స్వయంగా స్వాగతం పలికి, దృశ్యాలువతో సన్మానించి, అమ్మవారి ప్రతిమ ఫోటోను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో మంత్రి రవీంద్రకు పలువురు భక్తులు, అభిమానులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వనకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నాగలాపురంలో సుపరిపాలనలో తొలిఅడుగు



**నాగలాపురం - ఆంధ్రనాడు, జూలై 12:** నాగలాపురం పట్టణంలోని సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యుడు కోనేటి.ఆదిమూలం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి. ఆదిమూలం, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం సాధించి ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా కోనేటి.ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని మంచి ప్రభుత్వం ఏడాది కాలంలోనే చేసిన అభివృద్ధి సంక్షేమంపై ప్రజలు కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రేమ సెల్వకుమార్, పార్థిబాన్, మాజీ ఎంపీపీ మురళి, మాజీ వైస్ ఎంపీపీ ఆన్బు, ఎస్.యం.సురేష్, వెంకటేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో నూతన చైర్మన్‌కి ఘన సన్మానం



**బంగారుపాళ్యం - ఆంధ్రనాడు, జూలై 12:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం చంద్రశేఖరపురం సింగిల్ విండో నూతన అధ్యక్షుడుగా తగ్గువారిపల్లి పంచాయతీకి చెందిన బెజవాడ హేమచంద్ర నాయుడుని ప్రభుత్వం నియమించడం జరిగింది. పదవి వచ్చిన సందర్భంగా తగ్గువారిపల్లి పంచాయతీ పరిధిలోని టిడిపి యువత ఆధ్వర్యంలో లోక బ్రదర్స్ అయిన స్థానిక ఉప సర్పంచ్ బెజవాడ లోకనాథ నాయుడు, హేమచంద్ర నాయుడులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 14 వార్డ్ మెంబరు షబ్బీర్, మండల జనరల్ సెక్రటరీ మహేష్, టీడీపీ యువత ఉదయ్ సాయి, ఉమాపతి, ఇందిరమ్మ కాలనీ విజయ్, జనసేన శేషపురం వంశీ, భరత్ జల్లా, ముబారక్, వినీత్, సోము, గిరి, మదన్, దిన, బద్రి, నంద కిషోర్, శివ, కేశవ, భాష తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో మంత్రి కొల్లు రవీంద్ర



**తిరుపతి రూరల్ - ఆంధ్రనాడు, జూలై 12:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని గనులు, భూగర్భం, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శనివారం దర్శించుకున్నారు. ఆలయ డిప్యూటీ ఈఓ హరేంద్రనాథ్, సూపరింటెంట్ రమేష్, ఏవీఎస్ఓ రాధాకృష్ణ మూర్తి ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శన ఏర్పాట్లు ప్రత్యేకంగా నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం మండపంలో ఆయనను వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పీఈఎస్ ఆసుపత్రిలో మెరుగైన శస్త్ర చికిత్స

### - మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం



**కుప్పం - ఆంధ్రనాడు, జూలై 12:** అతి తక్కువ ఖర్చుతో మల్టీ స్పెషల్ ఆసుపత్రుల్లో నిర్వహించే మెరుగైన శాస్త్రసికిస్తాను కుప్పం పి ఇ ఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ మయూర్ అందిస్తున్నట్లు మెడికల్ సూపరింటిండెంట్ డాక్టర్ ఎన్.కె సుబ్రహ్మణ్యం శనివారం ఓ ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పి ఇ ఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి న్యూరో సర్జరీ విభాగం ప్రఖ్యాత వైద్య నిపుణులు డాక్టర్ మయూర్ వికాకు ఆధ్వర్యంలో అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యం పద్ధతులతో కార్పొరేట్ ఆసుపత్రుల వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. బెంగళూరు, ముంబాయి వంటి మహా నగరాలలో లభించే అత్యాధునిక వైద్య సేవలు ప్రస్తుతం కుప్పం పిఇఎస్ ఆసుపత్రి నందు అతి తక్కువ ఖర్చుతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముంబాయి నుండి వచ్చిన జ్యోతి అనే వ్యక్తి వెన్నెముక నొప్పితో బాధపడుతూ కదలలేని స్థితిలో ఉండడంతో అతి తక్కువ ఖర్చుతో వెన్నెముక ఆపరేషన్ చేసుకొని పూర్వస్థితిని పొంది ఆరోగ్యంగా ఉన్నట్లు చెప్పారు. జయమ్మ మహిళకు మెదడు మధ్య భాగంలో కణితి ఉండడంతో తలనొప్పి మైకం వంటి సమస్యలతో బాధపడుతూ వివిధ ప్రదేశాలలో చూపించడం ఇందుకు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలపడంతో ఆ మహిళను పరిశీలించిన న్యూరో సర్జరీ వైద్యులు డాక్టర్ మయూర్ అతి సూక్ష్మ మైక్రోస్కోపీ పద్ధతిలో సర్జరీ నిర్వహించి టెఫ్లాన్ కోటింగ్ అమర్చినట్లు ఇటువంటి శస్త్ర చికిత్సకు కార్పొరేట్ ఆసుపత్రులలో సుమారు రూ.10 లక్షల ఖర్చు అవుతుందని, అలాంటి వైద్యాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పూర్తిగా ఉచితంగా నిర్వహించినట్లు వివరించారు. ఇలాంటి అరుదైన శస్త్రచికిత్సలను ప్రజలకు అందుబాటులో అతి తక్కువ ఖర్చుతో నిర్వహిస్తున్న న్యూరో సర్జరీ వైద్యులు డాక్టర్" మయూర్ ని ఆసుపత్రి యాజమాన్యం అభినందించినట్లు మెడికల్ సూపరింటిండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలియజేసారు.

# క్షయ వ్యాధిపై అవగాహన నివారణ ర్యాలీ



**రేణిగుంట - ఆంధ్రనాడు, జూలై 12:** రేణిగుంట మండలం తారకరామా నగర్ లో క్షయ వ్యాధి నివారణలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. క్షయ వ్యాధి నివారణకు కృషి చేద్దాం అని డాక్టర్ జుబేర్ పిలుపు ఇచ్చారు. క్షయ వ్యాధి నివారణ కోసం అందరం సంఘటితంగా కృషి చేద్దామని తారకరామా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ జుబేర్ తెలియజేశారు. శనివారం శ్రీనివాస నగర్‌లో క్షయ వ్యాధిగ్రస్తులను సందర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకుని పోషక ఆహార కిట్టునుపంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం గ్రామ సచివాలయంలో ప్రధానమంత్రి టీ.బీ.ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సయ్యద్ జుబేర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి మైకో బ్యాక్టీరియా ట్యూబర్ క్యూరోసిస్ అనే సూక్ష్మ జీవి ద్వారా సంభవించే వ్యాధిని తెలిపారు. అలాగే ఇది ఒక అంటువ్యాధి అన్నారు. ఇది ఊపిరితిత్తులకు సంబంధించిన, చర్మం నుండి మెదడు వరకు శరీరంలో ఏ భాగానికైనా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధి యొక్క లక్షణాలు దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం రక్తం తో కూడిన దగ్గు తో పాటు రాత్రిపూట చెమటలు ప ట్టడంతో పాటు కపంలో రక్తం వంటి లక్షణాలు రెండు వారాలకు మించి ఉంటే వారు తప్పనిసరిగా గళ్ళపరీక్ష చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మధుమహం, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, హెచ్.ఐ.వి. తో బాధపడుతున్న వారిలో క్షయ వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పోషకాహారం లోపం సిలికోసిస్ ఉన్నవారిలో ఈ వ్యాధి సోకుతుందన్నారు. అదేవిధంగా ఈ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు, గాలి బిందువుల ద్వారా క్షయ వ్యాధి వేరొకరికి వ్యాపించే అవకాశాలు ఉన్నాయని వ్యాధి వచ్చిన వారు తప్పని సరిగా మాస్క్ ధరించుకోవాలన్నారు. క్షయ వ్యాధికి ప్రమాద కారకాలు. పొగాకు అతిగా వాడడం వల్ల క్షయ వ్యాధి బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు ఈ వ్యాధిని నిర్ధారించడానికి కపం పరీక్ష, ఛాతి ఎక్స్ రే, చర్మము పరీక్ష ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించవచ్చున్నారు. ఈ క్షయ వ్యాధి బారిన పడినవారు ఆరు నెలల నుండి 9 నెలలు వరకు వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా డాట్ సహకారంతో మందులను తీసుకోవాలన్నారు. అనంతరంతెలుగుదేశం పార్టీ కరకంబాడి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్. బుజ్జి నాయుడు, తెలుగు యువత నాయకులు, క్షయ వ్యాధి గ్రస్తులు డాక్టర్ సలహా మేరకు సకాలంలో మందులు తీసుకోవాలని కోరారు. మందులు తీసుకునేటప్పుడు సిగరెట్లు, ఇతర చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు, తేజ నాయుడు, హెల్త్ సూపర్వైజర్ శివ శంకర్, పంచాయతీ కార్యదర్శి, శివశంకర్ రెడ్డి, టి.బి. సూపర్వైజర్, సుమశ్రీ, ఎం.ఎల్.హెచ్.పి .యశ్వంత్, ఏ.ఎన్.ఎం. మంజుల, ఆశా కార్యకర్తలు, రమాదేవి, మాధవి, పాల్గొన్నారు.

# ప్రముఖ తెలుగు పండిట్ ఏవీ రెడ్డి మృతి



**రేణిగుంట - ఆంధ్రనాడు, జూలై 12:** ప్రముఖ తెలుగు పండిట్ అవిలాల వెంకటరామిరెడ్డి మృతి చెందారు. ఆయన మృతికి పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, శ్రేయోభిలాషులు, గ్రామ పెద్దలు నివాళులర్పించారు. రేణిగుంట మండలం, గాజులమండ్యం గ్రామానికి చెందిన, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అవిలాల రాజశేఖర్ రెడ్డి తండ్రి అవిలాల వెంకట్రామి రెడ్డి పార్థివ దేహానికి పలువురు నాయకులు నివాళులర్పించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రేణిగుంట మండలం జీవాగ్రం ప్రాంతంలోని పీ.ఎం ఉన్నత పాఠశాలలో అవిలాల వెంకటరామిరెడ్డి తెలుగు పండితులుగా పనిచేసి పదవి విరమణ అయ్యారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు పార్టీ అధికారం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. ఉభయ రాష్ట్రాల రాజధాని హైదరాబాదులో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులకు తెలుగు భాషాభివృద్ధి లో భాగంగా శిక్షణ పాఠశాలను ఏర్పాటు చేసి, ప్రముఖ హిందీ పండిట్ అయిన అవిలాల వెంకటరామిరెడ్డిని పాఠశాలకు ప్రిన్సిపాల్‌గా, నందమూరి తారక రామారావు నియమించడం జరిగింది. దీంతో తెలుగు పండిట్ అవిలాల వెంకటరామిరెడ్డి ఖ్యాతి పెరిగి, నందమూరి తారక రామారావుతో పాటు రాజకీయపరంగా, తెలుగుదేశం పార్టీ మంత్రులు, శాసనసభ్యులు పార్టీ నాయకుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఖ్యాతి పెంచుకున్నారు. ఆయన ఉపన్యాసం ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా ఉంటుంది. పండిట్ అవిలాల వెంకట్రామిరెడ్డి మహా కోపిష్టి ఎంతటి వారి ఎదుటనైనా నిజాలను నిర్భయంగా మాట్లాడడం, తప్పును తప్పులుగా మాట్లాడే స్వభావం కలిగినవారు. అవిలాల వెంకట్రామిరెడ్డికి భార్య, నలుగురు కొడుకులు, ఓ కుమార్తె ఉన్నారు. అందులో పెద్ద కొడుకు అవిలాల రాజశేఖర్ రెడ్డి చిత్తూరు జిల్లా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా ఎన్నికై పదవి బాధ్యతలు నిర్వహించారు. శనివారం అవిలాల వెంకటరామిరెడ్డి అంత్యక్రియల సందర్భంగా వందలాదిమంది పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

## పాలిటెక్నిక్ కళాశాల

# అధ్యాపకురాలికి మహిళా సాధికార అవార్డు




**సత్యవేడు - ఆంధ్రనాడు, జూలై 12:** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బోధన సిబ్బంది ప్రత్యేక ప్రతిభావంతురాలైన లీనారాయ్ మహిళా సాధికార అవార్డు పొందినందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి అభినందించారు. ప్రిన్సిపాల్ ఉషాదేవి మాట్లాడుతూ లీనా రాయ్ చెన్నైకి చెందిన 12 టీవీ, మ్యాగజిన్ సంస్థ వారిచే దక్షిణ భారతదేశ మహిళా సాధికార అవార్డును అందుకున్నారన్నారు. ఈ బహుమతికి తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు, రాష్ట్రాల నుండి ఆరువేలమంది వివిధ విభాగాలలో నైపుణ్యం ఉన్న మహిళలు పోటీపడ్డారన్నారు. జూలై 06 తేదీన లీనా చెన్నైలో అవార్డునందుకున్నారన్నారు. అసాధారణమైన బోధనకు లీనా అవార్డును అందుకున్నారన్నారు. ప్రత్యేక ప్రతిభావంతు రాలైన లీనారాయ్ మంచి బోధన నైపుణ్యం గలవారు అన్నారు. లీనా ఇప్పటికే సావిత్రిబాపూలే అవార్డును పొందుకున్నారని గుర్తు చేశారు. అనంతరం లీనారాయ్ కు సాలువ కప్పి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది రిజ్వానా, ముత్తు కుమార్, హేమావతి, వందన, జోష్ణ, హర్ష, లోకనాథం, మేఘవర్ణం, బాల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం

**రేణిగుంట - ఆంధ్రనాడు, జూలై 12:** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం ఎస్ఎన్ పురం, గంగుంట తూకివాకం పరిసర ప్రాంతాల్లో శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి కార్యక్రమం మొదలెట్టారు. వర్షం సైతం లెక్కచేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. కాలనీ వాసులకు కాలనీ దారిని ఏర్పాటు




చేయాలని, అర్హులైన పేదవాళ్లకు ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికే రేణిగుంట మండలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు పరుస్తున్నారని అన్నారు. తల్లికి వందనం ఉచిత గ్యాస్ అమలు చేస్తున్నారని త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు పథకాలను ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి గడపకు వెళ్లి వృద్ధులను మహిళను పలకరించి పింఛన్ రేషన్ తల్లికి వందనం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాల అమలు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీసీహెచ్ఎస్ దందా..!

## తప్పుడు రోస్టర్ పాయింట్లుతో నోటిఫికేషన్ కొనసాగింపు

**- తమకు నచ్చిన వారికి ఉద్యోగం - లక్షల్లో పోస్టులు బేరం**
**- రెండు వారాల్లో రిటైర్మెంట్ - అక్రమాలకు పాల్పడిన డీసీహెచ్ఎస్ దందా**

**అనంతపురం టౌన్ - ఆంధ్రనాడు, జూలై 12:** అనంతపురం జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి కార్యాలయం లో అవినీతి తారా స్థాయికి చేరింది. తప్పుడు రోస్టర్ పాయింట్ల తో నోటిఫికేషన్ విడుదల చేయడమే కాకుండా వారికి నచ్చినట్లు లక్షలు ఇచ్చిన వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీల వర్షం కురిపిస్తునాడు ఆ అధికారి..! 20 రోజులలో రిటైర్మెంట్ అవుతుండగా లక్షలు వెనకేసుకోవాలనే తాపత్రయం తనను అడ్డదారులు తొక్కేవిధంగా చేసింది. విచారానికి వస్తే 2023, 2025 నోటిఫికేషన్‌లో రోస్టర్ పాయింట్లు తప్పులు ఉన్నట్లు దుమారం రేగింది. బాధితులు కోర్టును కూడా ఆశ్రయించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలు ఒక విధంగా రోస్టర్ నియమాలు పాటిస్తుంటే అనంతపురం జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి కార్యాలయం లో రోస్టర్ పాయింట్లు మొదటి నుంచి మొదలుపెట్టి తమకు నచ్చిన వారికి ఉద్యోగం - వచ్చేలా అక్రమాలకు పాల్పడ్డారు. వాస్తవానికి ప్రభుత్వం ఇచ్చిన గవర్నమెంట్ ఆర్డర్ 77 లో కొత్త రోస్టర్ పాయింట్లు పద్ధతి పాటించండి అని ఉంది కానీ




మొదటి నుండి రోస్టర్ పాయింట్లు ప్రారంభించండి అని ఎక్కడా ప్రస్తావించలేదు. కనుక రాష్ట్రమంతటా అన్ని జిల్లాలో గతంలో ఏ రోస్టర్ పాయింట్ల దగ్గర ఆగిందో అక్కడినుండే మొదలు పెట్టీ నియామకాలు పూర్తి చేశారు. అయితే అనంతపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.పాల్ రవికుమార్ దీనికి భిన్నంగా తమకు నచ్చిన వారికి ఉద్యోగం - వచ్చేలా మొదటి నుంచి రోస్టర్ పాయింట్లు మొదలు పెట్టీ అక్రమాలకు పాల్పడ్డారు. దీనిపై ఒక కేడర్ అభ్యర్థి కోర్టును ఆశ్రయించాడు. కోర్టు తీర్పు పెండింగ్ లో ఉండగా తమ తప్పులు ఎక్కడ బయటపడతాయి అని భయంతో అత్యవసరంగా తప్పుడు రోస్టర్ పాయింట్ల తో నియామకాలు చేపట్టి లక్షలు వెనకేసి రిటైర్మెంట్ అయ్యేలోపు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు అర్థం అవుతోంది. ఇదే విషయంలో ఆ శాఖ డైరెక్టర్ సిరికి పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఏమి ప్రయోజనం లేకుండా పోయింది. ఇచిన ఫిర్యాదులు విజిలెన్స్ కు పంపడం ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉంచడం జరుగుతోంది. ఈ విషయంలో అనంతపురం జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి పరిధిలో జరిగిన రోస్టర్ పాయింట్ల విధానం కరెక్టే అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో జరిగిన నియామకాల్లో రిజర్వేషన్ రూల్ తప్పు అని అర్థం అవుతోంది. కనుక ఇప్పటికైన రాష్ట్రప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి రోస్టర్ పాయింట్లు పునః పరిశీలించి నూతన నోటిఫికేషన్ విడుదల చేయాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో

# ఘనంగా తల్లిదండ్రుల సమావేశం

**అనంతపురం టౌన్ - ఆంధ్రనాడు, జూలై 12:** అనంతపురం ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ ఖొఠారి మాట్లాడుతూ మీ పిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్న లక్ష్యముతో ప్రభుత్వం వారు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థినులకు చిన్న వయసు లోనే పెళ్లి చేసి వారి భవిష్యత్ నాశనం చేయొద్దని సూచించారు. ఏ బి సి డబ్ల్యూ ఓ సుభాషిణి మాట్లాడుతూ విద్యార్థినులను లక్ష్యాలు సాధించుకునే విధంగా వారికీ సహకరించాలని, ఆడపిల్లలు అనే భావన మనసులో నుండి తొలగించుకొని వారిని ధైర్యంగా ఎదగాలని కోరుకోవాలని తల్లిదండ్రులకు పిలుపు నిచ్చారు. 70 మంది విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొని వసతి గృహములో వారి పిల్లలు సంతోషంగా వున్నారని, సిబ్బంది చాలా బాగా చూసుకుంటున్నారని, సమయానికి అన్నీ వారికి అమరుస్తూ చక్కగా చదివిస్తారని, అందువల్లనే గడచిన పదవతరగతిలో యాభై మంది విద్యార్థీనీలకు గాను నలభై ఐదు మంది పాస్




అవడమే కాకుండా తొమ్మిది మందికి 500 పైన మార్కులు సాధించినారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డైరెక్టర్ విద్యార్థినీలకు ఆట వస్తువులు తన సొంత నిధులతో అందచేశారు. తల్లితండ్రులు అందరికి ఆటల పోటీలు నిర్వహించడం, బహుమతులు అందచేశారు. అలాగే పదవ తరగతిలో ఐదు వందలకు పైగా మార్కులు సాధించిన విద్యార్థినులను సన్మానించడం జరిగింది. తల్లి దండ్రులు అందరితో కలిసి భోజనం చేశారు.

# తిరుపతి విమానాశ్రయంపై ప్రైవేటీకరణ కుట్ర

**రేణిగుంట - ఆంధ్రనాడు, జూలై 12:** తిరుపతి విమానాశ్రయాన్ని ప్రైవేటీకరణ చేయడానికి కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి డాక్టర్ చింతామణి ఆరోపించారు. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం ప్రైవేటీకరణ చేయరాదని కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రేణిగుంట బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జెండాలతో నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతామోహన్ మాట్లాడుతూ సుమారు 50 వేల కోట్ల రూపాయల విలువ గలిగిన తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం ఆస్తులను కేంద్ర ప్రభుత్వం ఆదాని కి కట్టబెట్టాలని ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి డాక్టర్ చింతామణి ఆరోపించారు. ఈ విషయమై రాష్ట్ర కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు




నాయుడు నిజాలను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తిరుపతి విమానాశ్రయాన్ని ప్రవేటేకరణ చేస్తే తమ ఆందోళన ఉధృతం చేస్తామని డాక్టర్ చింతామణి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.ఆర్.రవనన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, టాక్సీ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

### మిగిలిపోయిన

# సీట్లు భర్తీ కోసం దరఖాస్తు ఆహ్వానం

**- ప్రధానాచార్యులు సత్యనారాయణ**



**సత్యవేడు - ఆంధ్రనాడు, జూలై 12:** సత్యవేడు మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో వివిధ తరగతుల్లో మిగిలిపోయిన సీట్లు భర్తీ కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు స్థానిక బాలుర గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ పాఠశాలలో 2025 – 26 విద్యా సంవత్సరానికి గాను 5, 6, 7, 8 తరగతులతో పాటు 9 వ తరగతిలోనూ మిగిలిపోయిన సీట్లు భర్తీకి సంబంధించి ప్రవేశ పరీక్షల నిమిత్తం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫోటోను తీసుకొచ్చి దరఖాస్తులను పూరించి సమర్పిస్తే విద్యార్థులకు వెంటనే హాల్ టికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. జూలై 20 వ తేదీన ఉదయం 10:30 నుంచి 12:30 గంటల వరకు స్థానిక బాలుర గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షల్లో వచ్చే మార్కులు ఆధారంగా మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. జూలై 12 నుంచి 19 వ తేదీ వరకు దరఖాస్తులు కళాశాలలో అందుబాటులో ఉంటుందన్నారు. దరఖాస్తులు సమర్పించుకోవడానికి జూలై 19 తేదీ గడువు అన్నారు. మరిన్ని వివరాల కోసం ప్రధాన ఆచార్యులు మొబైల్ నెంబర్లు 9912182725, 7989369199 ను సంప్రదించాలన్నారు.

### సుపరిపాలనలో తొలి అడుగులో

# గడప గడపకు ప్రచారం



**తిరుపతి ప్రెస్ క్లబ్ - ఆంధ్రనాడు, జూలై 12:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన నేపథ్యంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్. సి మునికృష్ణ, ఇంచార్జ్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో 35, 42 వ డివిజన్ లో సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలతో డివిజన్ లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాలన గురించి అభిప్రాయ సేకరణ తెలియజేస్తూ ప్రతి గడపకు తిరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలిసిన ప్రతి కుటుంబం ప్రభుత్వం మీద మంచి సదాప్రాయం ఉందినీ తెలిపారు. అలాగే ప్రభుత్వం ఇచ్చే పథకాలన్నీ అందుతూ ఉన్నాయా లబ్ధిదారుని అడిగి తెలుసుకున్నరు. ఈ కార్యక్రమంలో 35 డివిజన్ అధ్యక్షులు ఎస్.వి. యమ్ శ్రీధర్, 42 వ డివిజన్ అధ్యక్షులు రూపేష్, జగ, చంద్రారెడ్డి, రవితేజ నాయుడు, లక్ష్మి, సురేష్, ప్రశాంత్, దాము, శరత్, ముని లక్ష్మి, వెంకటేశు, రజిత, రవి, కార్తీక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువకు భూమి పూజ




**నాగలాపురం - ఆంధ్రనాడు, జూలై 12:** నాగలాపురం పట్టణంలోని కోటవీధికి డ్రైనేజీ కాలువ నిర్మించడానికి నాగలాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధా చిన్న దొరై, వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధా చిన్న దొరై మాట్లాడుతూ 15 ఫైనాన్స్ నిధులతో రూ మూడున్నర లక్ష డ్రైనేజ్ కాలవను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ సుమతి, వార్డ్ నెంబర్ ప్రకాష్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో నటుడు సంగీత్ శోభన్



**తిరుపతి రూరల్ - ఆంధ్రనాడు, జూలై 12:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని శనివారం నటుడు సంగీత్ శోభన్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకొని, అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు ఆశీర్వచనం పలకగా, అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఏలుమలైని పరామర్శించిన వైసీపీ నాయకులు



**నాగలాపురం - ఆంధ్రనాడు, జూలై 12:** నాగలాపురం మండలం వేంబాకం గ్రామస్తుడు వైఎస్సార్సీపి టియుసి అధ్యక్షుడు కె.ఏలుమలై కాలుకు ఆపరేషన్ చేసుకుని గృహానికి రావడంతో వైఎస్ఆర్సిపి నాయకులు పరామర్శించిన వైస్ఎంపీపీ జాయిస్ డానియల్, వేంబాకం ఎంపీటీసీ రాజ, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐటీ వింగ్ మెంబర్ వి.చిరంజీవి రెడ్డి, వార్డ్ మెంబర్ వి.ఉదయ్ కుమార్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజాక్షత్రంలోకి రావాలని కోరుతున్నట్లు తెలిపారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం




**రేణిగుంట - ఆంధ్రనాడు, జూలై 12:** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం ఎస్ఎన్ పురం, గంగుంట తూకివాకం పరిసర ప్రాంతాల్లో శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి కార్యక్రమం మొదలెట్టారు. వర్షం సైతం లెక్కచేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. కాలనీ వాసులకు కాలనీ దారిని ఏర్పాటు చేయాలని, అర్హులైన పేదవాళ్లకు ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికే రేణిగుంట మండలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు పరుస్తున్నారని అన్నారు. తల్లికి వందనం ఉచిత గ్యాస్ అమలు చేస్తున్నారని త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు పథకాలను ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి గడపకు వెళ్లి వృద్ధులను మహిళను పలకరించి పింఛన్ రేషన్ తల్లికి వందనం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాల అమలు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీసీహెచ్ఎస్ దందా..!

## తప్పుడు రోస్టర్ పాయింట్లుతో నోటిఫికేషన్ కొనసాగింపు

**- తమకు నచ్చిన వారికి ఉద్యోగం - లక్షల్లో పోస్టులు బేరం**
**- రెండు వారాల్లో రిటైర్మెంట్ - అక్రమాలకు పాల్పడిన డీసీహెచ్ఎస్ దందా**




**అనంతపురం టౌన్ - ఆంధ్రనాడు, జూలై 12:** అనంతపురం జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి కార్యాలయం లో అవినీతి తారా స్థాయికి చేరింది. తప్పుడు రోస్టర్ పాయింట్ల తో నోటిఫికేషన్ విడుదల చేయడమే కాకుండా వారికి నచ్చినట్లు లక్షలు ఇచ్చిన వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీల వర్షం కురిపిస్తునాడు ఆ అధికారి..! 20 రోజులలో రిటైర్మెంట్ అవుతుండగా లక్షలు వెనకేసుకోవాలనే తాపత్రయం తనను అడ్డదారులు తొక్కేవిధంగా చేసింది. విచారానికి వస్తే 2023, 2025 నోటిఫికేషన్‌లో రోస్టర్ పాయింట్లు తప్పులు ఉన్నట్లు దుమారం రేగింది. బాధితులు కోర్టును కూడా ఆశ్రయించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలు ఒక విధంగా రోస్టర్ నియమాలు పాటిస్తుంటే అనంతపురం జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి కార్యాలయం లో రోస్టర్ పాయింట్లు మొదటి నుంచి మొదలుపెట్టి తమకు నచ్చిన వారికి ఉద్యోగం – వచ్చేలా అక్రమాలకు పాల్పడ్డారు. వాస్తవానికి ప్రభుత్వం ఇచ్చిన గవర్నమెంట్ ఆర్డర్ 77 లో కొత్త రోస్టర్ పాయింట్లు పద్ధతి పాటించండి అని ఉంది కానీ మొదటి నుండి రోస్టర్ పాయింట్లు ప్రారంభించండి అని ఎక్కడా ప్రస్తావించలేదు. కనుక రాష్ట్రమంతటా అన్ని జిల్లాలో గతంలో ఏ రోస్టర్ పాయింట్ల దగ్గర ఆగిందో అక్కడినుండే మొదలు పెట్టీ నియామకాలు పూర్తి చేశారు. అయితే అనంతపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.పాల్ రవికుమార్ దీనికి భిన్నంగా తమకు నచ్చిన వారికి ఉద్యోగం – వచ్చేలా మొదటి నుంచి రోస్టర్ పాయింట్లు మొదలు పెట్టీ అక్రమాలకు పాల్పడ్డారు. దీనిపై ఒక కేడర్ అభ్యర్థి కోర్టును ఆశ్రయించాడు. కోర్టు తీర్పు పెండింగ్ లో ఉండగా తమ తప్పులు ఎక్కడ బయటపడతాయి అని భయంతో అత్యవసరంగా తప్పుడు రోస్టర్ పాయింట్ల తో నియామకాలు చేపట్టి లక్షలు వెనకేసి రిటైర్మెంట్ అయ్యేలోపు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు అర్థం అవుతోంది. ఇదే విషయంలో ఆ శాఖ డైరెక్టర్ సిరికి పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఏమి ప్రయోజనం లేకుండా పోయింది. ఇచిన ఫిర్యాదులు విజిలెన్స్ కు పంపడం ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉంచడం జరుగుతోంది. ఈ విషయంలో అనంతపురం జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి పరిధిలో జరిగిన రోస్టర్ పాయింట్ల విధానం కరెక్టే అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో జరిగిన నియామకాల్లో రిజర్వేషన్ రూల్ తప్పు అని అర్థం అవుతోంది. కనుక ఇప్పటికైన రాష్ట్రప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి రోస్టర్ పాయింట్లు పునః పరిశీలించి నూతన నోటిఫికేషన్ విడుదల చేయాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో

# ఘనంగా తల్లిదండ్రుల సమావేశం




**అనంతపురం టౌన్ – ఆంధ్రనాడు, జూలై 12:** అనంతపురం ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ ఖొతారి మాట్లాడుతూ మీ పిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్న లక్ష్యముతో ప్రభుత్వం వారు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థినులకు చిన్న వయసు లోనే పెళ్లి చేసి వారి భవిష్యత్ నాశనం చేయొద్దని సూచించారు. ఏ బి సి డబ్ల్యూ ఓ సుభాషిణి మాట్లాడుతూ విద్యార్థినులను లక్ష్యాలు సాధించుకునే విధంగా వారికీ సహకరించాలని, ఆడపిల్లలు అనే భావన మనసులో నుండి తొలగించుకొని వారిని ధైర్యంగా ఎదగాలని కోరుకోవాలని తల్లిదండ్రులకు పిలుపు నిచ్చారు. 70 మంది విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొని వసతి గృహములో వారి పిల్లలు సంతోషంగా వున్నారని, సిబ్బంది చాలా బాగా చూసుకుంటున్నారని, సమయానికి అన్నీ వారికి అమరుస్తూ చక్కగా చదివిస్తారని, అందువల్లనే గడచిన పదవతరగతిలో యాభై మంది విద్యార్థినీలకు గాను నలభై ఐదు మంది పాస్ అవడమే కాకుండా తొమ్మిది మందికి 500 పైన మార్కులు సాధించినారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డైరెక్టర్ విద్యార్థినీలకు ఆట వస్తువులు తన సొంత నిధులతో అందచేశారు. తల్లితండ్రులు అందరికి ఆటల పోటీలు నిర్వహించడం, బహుమతులు అందచేశారు. అలాగే పదవ తరగతిలో ఐదు వందలకు పైగా మార్కులు సాధించిన విద్యార్థినులను సన్మానించడం జరిగింది. తల్లి దండ్రులు అందరితో కలిసి భోజనం చేశారు.

# తిరుపతి విమానాశ్రయంపై ప్రైవేటీకరణ కుట్ర




**రేణిగుంట - ఆంధ్రనాడు, జూలై 12:** తిరుపతి విమానాశ్రయాన్ని ప్రైవేటీకరణ చేయడానికి కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ ఆరోపించారు. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం ప్రైవేటీకరణ చేయరాదని కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రేణిగుంట బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జెండాలతో నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతామోహన్ మాట్లాడుతూ సుమారు 50 వేల కోట్ల రూపాయల విలువ గలిగిన తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం ఆస్తులను కేంద్ర ప్రభుత్వం ఆదాని కి కట్టబెట్టాలని ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ ఆరోపించారు. ఈ విషయమై రాష్ట్ర కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిజాలను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తిరుపతి విమానాశ్రయాన్ని ప్రవేటీకరణ చేస్తే తమ ఆందోళన ఉదృతం చేస్తామని డాక్టర్ చింతామోహన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.ఆర్.రవనన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, టాక్సీ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

### మిగిలిపోయిన

# సీట్లు భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రధానాచార్యులు సత్యనారాయణ**



**సత్యవేడు - ఆంధ్రనాడు, జూలై 12:** సత్యవేడు మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో వివిధ తరగతుల్లో మిగిలిపోయిన సీట్లు భర్తీ కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు స్థానిక బాలుర గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ పాఠశాలలో 2025 – 26 విద్యా సంవత్సరానికి గాను 5, 6, 7, 8 తరగతులతో పాటు 9 వ తరగతిలోనూ మిగిలిపోయిన సీట్లు భర్తీకి సంబంధించి ప్రవేశ పరీక్షల నిమిత్తం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫోటోను తీసుకొచ్చి దరఖాస్తులను పూరించి సమర్పిస్తే విద్యార్థులకు వెంటనే హాల్ టికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. జూలై 20 వ తేదీన ఉదయం 10:30 నుంచి 12:30 గంటల వరకు స్థానిక బాలుర గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షల్లో వచ్చే మార్కులు ఆధారంగా మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. జూలై 12 నుంచి 19 వ తేదీ వరకు దరఖాస్తులు కళాశాలలో అందుబాటులో ఉంటుందన్నారు. దరఖాస్తులు సమర్పించుకోవడానికి జూలై 19 తేదీ గడువు అన్నారు. మరిన్ని వివరాల కోసం ప్రధాన ఆచార్యులు మొబైల్ నెంబర్లు 9912182725, 7989369199 ను సంప్రదించాలన్నారు.

### సుపరిపాలనలో తొలి అడుగులో

# గడప గడపకు ప్రచారం



**తిరుపతి ప్రెస్ క్లబ్ - ఆంధ్రనాడు, జూలై 12:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన నేపథ్యంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్. సి మునికృష్ణ, ఇంచార్జ్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో 35, 42 వ డివిజన్ లో సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలతో డివిజన్ లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాలన గురించి అభిప్రాయ సేకరణ తెలియజేస్తూ ప్రతి గడపకు తిరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలిసిన ప్రతి కుటుంబం ప్రభుత్వం మీద మంచి సదాప్రాయం ఉందినీ తెలిపారు. అలాగే ప్రభుత్వం ఇచ్చే పథకాలన్నీ అందుతూ ఉన్నాయా లబ్ధిదారుని అడిగి తెలుసుకున్నరు. ఈ కార్యక్రమంలో 35 డివిజన్ అధ్యక్షులు ఎస్.వి. యమ్ శ్రీధర్, 42 వ డివిజన్ అధ్యక్షులు రూపేష్, జగ, చంద్రారెడ్డి, రవితేజ నాయుడు, లక్ష్మి, సురేష్, ప్రశాంత్, దాము, శరత్, ముని లక్ష్మి, వెంకటేశు, రజిత, రవి, కార్తీక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువకు భూమి పూజ




**నాగలాపురం - ఆంధ్రనాడు, జూలై 12:** నాగలాపురం పట్టణంలోని కోటవీధికి డ్రైనేజీ కాలువ నిర్మించడానికి నాగలాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధా చిన్న దొరై, వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధా చిన్న దొరై మాట్లాడుతూ 15 ఫైనాన్స్ నిధులతో రూ మూడున్నర లక్ష డ్రైనేజ్ కాలవను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ సుమతి, వార్డ్ నెంబర్ ప్రకాష్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో నటుడు సంగీత్ శోభన్



**తిరుపతి రూరల్ - ఆంధ్రనాడు, జూలై 12:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని శనివారం నటుడు సంగీత్ శోభన్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకొని, అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు ఆశీర్వచనం పలకగా, అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.


# ఏలుమలైని పరామర్శించిన వైసీపీ నాయకులు



**నాగలాపురం - ఆంధ్రనాడు, జూలై 12:** నాగలాపురం మండలం వేంబాకం గ్రామస్తుడు వైఎస్సార్సీపి టియుసి అధ్యక్షుడు కె.ఏలుమలై కాలుకు ఆపరేషన్ చేసుకుని గృహానికి రావడంతో వైఎస్ఆర్సిపి నాయకులు పరామర్శించిన వైస్ఎంపీపీ జాయిన్ డానియల్, వేంబాకం ఎంపీటీసీ రాజ, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐటీ వింగ్ మెంబర్ వి.చిరంజీవి రెడ్డి, వార్డ్ మెంబర్ వి.ఉదయ్ కుమార్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుతున్నట్లు తెలిపారు.

# వేద భూమిలో అవినీతి పుట్టలు

- ధర్మారెడ్డి అండతో సదాశివమూర్తి చట్ట విరుద్ధ పాలన
- వీసీగా తన నియామకం నుంచి అన్నింటా అక్రమ ప్రస్థానమే
- క్షేత్రస్థాయి విచారణతో వేద వర్సిటీలో చట్ట విరుద్ధ పాలనపై నివేదిక సిద్ధం చేసిన టీటీడీ విజిలెన్స్ విభాగం


**తిరుపతి – ఆంధ్రనాడు, జూలై 12:** టీటీడీ మానస పుత్రికగా వెలుగొందుతున్న శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం కేంద్రంగా వైకాపా పాలనలో సాగిన అవినీతి అక్రమ ప్రస్థానంపై టీటీడీ విజిలెన్స్ విభాగం పక్కా నివేదిక సిద్ధం చేసింది. నాటి ఈవో ధర్మారెడ్డి, అప్పటి చైర్మన్ సుబ్బారెడ్డి అండదండలతో అక్రమ మార్గంలో.. యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా, నోటిఫికేషన్ లేకుండా, సెర్చ్ కమిటీ లేకుండా అక్రమ మార్గంలో ఉపకులపతి పదవిని దక్కించుకున్న రాణి సదాశివమూర్తి గడిచిన మూడేళ్లుగా సాగించిన చట్ట విరుద్ధ పాలనపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన టిటిడి విజిలెన్స్ అధికారులు అవినీతి పుట్టలను నిగ్గు తేల్చారు. వేద వర్సిటీ వీసీకి ప్రధాన అర్హతలైన వేదాధ్యయనం, ప్రొఫెసర్ గా 10 సంవత్సరాలు ఎక్స్పీరియన్స్ లేకపోయినా సదాశివమూర్తి యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా పదవిని దక్కించుకున్న విధానాన్ని విజిలెన్స్ వర్గాలు గుర్తించాయి. తాను వీసీగా నియమితులైన వెంటనే తగిన అర్హతలు లేనివారికి, వైకాపా అనుకూలురైన జూనియర్లకు డీన్ పదవులు క సీనియర్ ఆచార్యులైన పండితులను పక్కనపెట్టిన చర్యలను నిఘావిభాగం పసిగట్టింది. తగిన అర్హతలు లేని డీన్ ల ఆధ్వర్యంలో వైదిక విద్యల విషయంలో ఎన్.ఇ.పి – 2020 అమలు చేయించాను అని చెప్తూ సనాతన వేద విద్యాధ్యయన విధానమును పూర్తి స్థాయిలో పక్కదారి పట్టించి వేద వర్సిటీ స్థాపనలో టీటీడీ లక్ష్యాలను దెబ్బతీశారని విచారణాధికారులు తమ నివేదికలో తెలియజేశారు. దీని ఫలితంగా వేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారింది. విశ్వవిద్యాలయ ఛాన్సలర్ అయిన గవర్నర్ అనుమతి లేకుండా టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న వేద విజ్ఞాన పీఠములలో చదివిన విద్యార్థులకు వేద విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో స్నాతకోత్సవ పట్టాలను మంజూరు చేసిన విధానాన్ని పసిగట్టిన విజిలెన్స్ అధికారులు ఆశ్చర్య పోయినట్లు సమాచారం. స్నాతకోత్సవ పట్టాల జారీలో ఏమాత్రం నిబంధనలను అతిక్రమించినా యూజీసీ గుర్తింపు కోల్పోయే ప్రమాదం ఉందన్న అంశాన్ని విజిలెన్స్ విభాగం టీటీడీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. మరోవైపు వేద విశ్వవిద్యాలయ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎ.వి రాధేశ్యాంకి అక్రమంగా పదోన్నతి కల్పిస్తూ యూనివర్సిటీ సర్వీస్ రూల్స్ కు సదాశివమూర్తి మంగళం పాడినట్లు నివేదికలో స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో రాజకీయ పాలన 2024 సార్వత్రిక ఎలక్షన్ కు కేవలం ఒక నెల ముందు వైకాపా మద్దతుదారులతో వేద విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ ను నియమించి వారందరూ వైకాపాకు మద్దతు పలికేలా సదాశివమూర్తి మార్గం సుగమం చేశారు. మరి కొంతమందికి విశ్వవిద్యాలయం నుండి సన్మానాలు, పురస్కారాలు, ఆర్థిక ప్రయోజనాలు కల్పించి వారిని విశ్వ విద్యాలయ పాలకమండలిలో సభ్యులు గా నియమించుకుని తాము సాగించిన అక్రమ పాలన అంశాలకు, దస్త్రాలకు ఆమోదముద్ర వేయించుకున్న దుస్సాహసాన్ని నిఘా విభాగం నిగ్గు తేల్చింది. అదేవిధంగా 2024 సార్వత్రిక ఎన్నికల కోడ్ కు కేవలం 10 రోజుల ముందు వేద విశ్వవిద్యాలయంలో అనేకమంది అధ్యాపకులకు స్థానిక వైకాపా నాయకుల సిఫార్సులతో పదోన్నతులు కల్పించి వైకాపాకు రాజకీయ లబ్ధి చేకూర్చారు. వీటితోపాటు అక్రమ మార్గంలో ఉపకులపతి పదవిని దక్కించుకోవడానికి తనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన పండితులకు తాను వీసీ అయిన పిమ్మట తన మద్దతుదారులను విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సన్మాన గ్రహీతలుగా, అకడమిక్ కౌన్సిల్ మెంబర్లుగా, పాలకమండలి సభ్యులుగా సదాశివమూర్తి నియమించుకున్న విధానాన్ని ఆయా తేదీలతో సహా గణించిన నిఘా విభాగం తమ నివేదికలో పొందుపరిచింది. కొంతమంది పండితులకు సంబంధించిన వ్యక్తిగత గురుకులాలకు ప్రత్యేక శ్రద్ధతో టీటీడీ నిధులను కేటాయించిన అంశాన్ని సైతం విజిలెన్స్ అధికారులు నమోదు చేయడం గమనార్హం. వ్యవస్థాపక దినోత్సవం నిర్వహణ లోపాలపై తితిదే ఆగ్రహం శనివారం జరిగిన శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయ 20వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల నిర్వహణపై వి.సీ సదాశివమూర్తి అనుసరించిన విధానంపై టీటీడీ ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ పరిణామంతో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు సదాశివమూర్తి గైర్హాజరయ్యారు. వర్సిటీలోని సీనియర్ ఆచార్యులు ముందుకు వచ్చి నిరాడంబరంగానే వ్యవస్థాపక వేడుకలను నిర్వహించడం గమనార్హం.

# అప్పలాయగుంటలో వైభవంగా పుష్పయాగం

**అప్పలాయగుంట – ఆంధ్రనాడు, జూలై 12:** శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం పుష్పయాగం వైభవంగా జరిగింది. ఈ ఆలయంలో జూన్ 07 నుండి 15వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే. నిత్యకైంకర్యాల్లో గానీ, బ్రహ్మోత్సవాల్లో గానీ, అర్చక పరిచారకుల వల్ల, అధికారుల వల్ల, భక్తుల వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటిని నివత్తి చేసుకునేందుకు పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారికి స్నపనతిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. ముందుగా పుష్పయాగం కోసం వినియోగించే పుష్పాలను ఆలయంలో మూలమూర్తి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత ఆలయ ప్రదక్షిణగా వెళ్లి మాడ వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర




స్వామి వారిని కొలువు తీర్చారు. మధ్యాహ్నం 2.00 నుండి సాయంత్రం 5 గంటల వరకు అర్చకుల వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది. తులసి, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, రోజా, కలువలు వంటి 12 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో పుష్పయాగం నిర్వహించారు. ఒక టన్ను పుష్పాలను ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి టిటిడి సరఫరా చేసింది. ఆద్యంతం శోభాయమానంగా సాగిన ఈ పుష్పయాగ మహోత్సవాన్ని చూసి భక్తులు తన్మయత్వం చెందారు. ఆ తరువాత వీధి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఇతర ఆధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆస్తి సొమ్ములో వాటా అడిగినందుకు హత్యాయత్నం

- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు - తీవ్రగాయాలతో తిరుపతి ఆసుపత్రిలో చికిత్స

**బి.కొత్తకోట – ఆంధ్రనాడు, జూలై 12:** పూర్వీకుల నుండి సంక్రమించిన ఆస్తిని విక్రయించగా వచ్చిన సొమ్ములో తనకు రావాల్సిన వాటా అడిగినందుకు అక్క భర్త కారుతో హత్య చేసేందుకు ప్రయత్నించాడని పీటీఎం మండలం, సంపతికోట, పంచాయతీ, కానగమాకులపల్లెలో నివాసముండే పోతుపేట వెంకటేష్ సతీమణి పి.కవిత శుక్రవారం బి.కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా తండ్రికి తనతోపాటు మరో ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని అందరికీ వివాహాలై వేరువేరు ప్రాంతాలలో నివసిస్తున్నారన్నారు. మా పూర్వీకుల నుండి సంక్రమించిన ఆస్తి మాతండ్రి పేరుపైన ఉండేదని. ఇటీవల సదరు భూమిని విక్రయించి ముగ్గురి ఆడపిల్లలకు ఎవరి వాటాలు వారికి సమానంగా ఇవ్వాలని మా తండ్రి నిర్ణయించుకున్నారన్నారు. ఇదిలా ఉండగా బి.కొత్తకోట సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద 11 వ తేదీ అనగా శుక్రవారం విక్రయించిన వాటిలో తన సొమ్మును ఇవ్వాలని నా తండ్రిని కోరగా నా అక్క భర్త అయిన ఆర్.రెడ్డి శేఖర్ జోక్యం చేసుకొని





ఇచ్చేది లేదని దుర్భాషలాడారు. మేము అందుకు అంగీకరించకపోగా ఆగ్రహానికి గురై తన కారుతో నా భర్త అయిన వెంకటేష్ని డీకొట్టడంతో వెన్నెముక, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. అంతటితో ఆగకుండా తనపైకి కారు ఎక్కించే ప్రయత్నం చేయడం, కారు తగిలి తాను కింద పడిపోవడంతో తలకు తీవ్రమైన గాయమైనట్లు ఫిర్యాదులో పేర్కొంది. గాయాలతోనే నా భర్త, నేను ఆస్తిలో వాటా అడిగినందుకు మమ్మల్ని చంపేందుకు ప్రయత్నించిన ఆర్.రెడ్డి శేఖర్పై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని బి.కొత్తకోట పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేశామన్నారు. అనంతరం స్థానిక వైద్యులు సూచనలు మేరకు తిరుపతిలో చికిత్స చేయించుకుంటున్నట్లు ఆమె తెలిపారు. పోలీసులు సదరు రెడ్డి శేఖరపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సొమ్ములో మా వాటా మాకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జీవన్ గంగానాథ్ బాబు తెలిపారు.

## టీటీడీ, దేవాదాయ శాఖ సమన్వయ సమావేశం



**తిరుమల – ఆంధ్రనాడు, జూలై 12:** ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో జె. శ్యామలరావు, దేవాదాయ శాఖ కార్యదర్శి వినయ్ చంద్ కలిసి దేవాదాయ శాఖ, టీటీడీ మధ్య పెండింగ్‌లో ఉన్న సంయుక్త అంశాలపై శనివారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ కూడా పాల్గొన్నారు. కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల విడుదల, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న ఆలయాల వివరాలు, ఆలయాల పునరుద్ధరణ, పరిరక్షణ, వాటి పురోగతి తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో టీటీడీ చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ, దేవాదాయ శాఖ ఉపకార్యదర్శి సుధాకర్ రావు, ఏపీ దేవాదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ జి.వి.ఆర్. శేఖర్, పలువురు టీటీడీ, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## తిరుమలలో టీటీడీ ఈవో విస్తృత తనిఖీలు




**తిరుమల – ఆంధ్రనాడు, జూలై 12:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ ఈవో శ్రీ జె. శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరితో శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలలోని సీఆర్వో కార్యాలయాన్ని ఆధునీకరించేందుకు చేపట్టిన ప్రణాళికలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. భవిష్యత్తులో యాత్రికుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా అధునాతన సౌకర్యాలతో సీఆర్వోను ఆధునీకరించేందుకు ఉన్న అవకాశాలను అధికారులతో ఆరా తీశారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన యాత్రికుల వసతి సముదాయం–5 భవనాన్ని పరిశీలించి వెయిటింగ్ హాళ్లు, శుభ్రత, భద్రత ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈ తనిఖీల్లో టీటీడీ చీఫ్ ఇంజనీర్ సత్య నారాయణ, ఈఈ వేణు గోపాల్, డీఈ చంద్ర శేఖర్, డిప్యూటీ ఈవోలు భాస్కర్, సోమన్నారాయణ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాముడు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## కలిగిరికొండ ఆలయంలో శాంతి కల్యాణం, గరుడ సేవ

- శనివారం ఘనంగా జలాధి వాసములు, స్నపనం



**చిత్తూరు జిల్లా కలిగిరికొండ – ఆంధ్రనాడు, జూలై 12:** శ్రీ కలిగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో మండలాభిషేకం సందర్భంగా జూలై 13న ఉదయం 06.00 – 07.30 గం.ల వరకు పుణ్యాహం, పూర్ణాహుతి జరుగనుంది. అటు తర్వాత ఉదయం 07.55 – 08.20 గం.ల వరకు ఉత్సవమూర్తిగా కళావాహనం, స్నపన తిరుమంజనం, అలంకారం చేపడుతారు. ఉదయం 11.00 గం.లకు శాంతి కల్యాణం వైభవంగా జరుగనుంది. ఉత్సవ మూర్తులను ముస్తాబు చేసి మేళతాళాల నడుమ కల్యాణ వేదికపైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారు ఆశీనులుకానున్నారు. పండితుల మంత్రోచ్చరణలు, భక్తుల గోవిందనామ స్మరణలతో ఆలయం భక్తి పారవశ్యంతో నిండిపోనుంది. మాంగల్యధారణ, ముత్యాల తలంబ్రాల క్రతువులను భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 05.00 – 06.30 గం.ల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారు గరుడ సేవపై ఊరేగించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు. మండలాభిషేకం సందర్భంగా జూలై 12 వ తేదీ శనివారం ఉదయం 08.00 – 12.00 గం.ల వరకు పుణ్యాహం, ఉత్సవమూర్తికి చతుర్ధశ కళశ స్నపనం, పంచగవ్య క్షీర, జలాధివాసములు, అధివాసాంగ హోమం చేపట్టారు. సాయంత్రం 05.30 – 08.30 గం.ల వరకు సర్వదైవత్యం, హోమం, మహాశాంతి హోమం, ధాన్యాధివాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మీ, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ దిలీప్, అర్చకులు పాల్గొన్నారు.

Printed, Published Edited and Owned by M.HARIBABU, Printed at AKSHARA PRINTERS, 1st Floor, SSS Complex, Air Bypass Road, Tirupati Town, Tirupati District, A.P.,
Published at AKSHARA PUBLICATIONS, Tirupati, Editor : M.Hari Babu , Cell : 9490400684, RNI: 2009/28733